క్లుప్తంగా

ఎర్రవరం ఆలయానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేసిన దాతలను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్

కోదాడరూరల్ : మండలంలోని ఎర్రవరంలో గల దూళ్లగుట్ట బాలఉగ్రనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఐలు పోపూరి జాహ్నవి– హేమంత్ దంపతులు రూ.లక్ష విరాళంగా ప్రకటించారు. ఆ నగదును శుక్రవారం జాహ్నవి తల్లిదండ్రులు స్థానిక పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు– రాణి దంపతులు, హేమంత్ తల్లిదండ్రులు సుబ్బారావు–మణి దంపతులు ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథంకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ నిర్వాహకులు సన్మానించారు.

గరిడేపల్లి ఏపీఎంగా అజయ్‌నాయక్



బాధ్యతలు స్వీకరిస్తున్న అజయ్‌నాయక్

గరిడేపల్లి : మండల నూతన ఏపీఎంగా అజయ్‌నాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పెన్‌పహాడ్ మండలం నుంచి అజయ్‌నాయక్ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్ నేరేడుచర్ల మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సంఘమిత్ర సిబ్బంది, ఏబీవీకేలు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు.

రేషన్ కార్డుల పంపిణీ



జాన్‌పహాడ్‌లో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ కమలాకర్, నాయకులు

పాలకవీడు : మండల కేంద్రంతో పాటు జాన్‌పహాడ్‌లో పలువురు లబ్ధిదారులకు శుక్రవారం తహసీల్దార్ కమలాకర్ నూతన రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్‌వి. సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, బెల్లంకొండ విజయలక్ష్మి, నరసింహరావు, అందె రామకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కోదాడలో ముత్యాలమ్మ జాతర ప్రారంభం



సల్లగూడు ఎత్తుతున్న గ్రామపెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు

కోదాడ : పట్టణంలో ప్రతిఏటా నిర్వహించే ముత్యాలమ్మ జాతర (బోనాల పండుగ) శుక్రవారం ప్రారంభమైంది. గ్రామపెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు సల్లగూడు ఎత్తారు. గ్రామపెద్దకాపు వల్లివేల్ల రవీందర్‌రెడ్డి ఇంటి నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలో మూడు రోజులపాటు ఇంటింటికి తిరిగి అమ్మవారికి ఇచ్చే నైవేద్యాన్ని సేకరించి ఆదివారం గుడిలో సమర్పిస్తారు. ఆదివారం జరిగే ముత్యాలమ్మ జాతర కోసం భక్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమంలో చలిగంటి రమణయ్య, చలిగంటి రాజయ్య, చలిగంటి రామారావు, సలిగంటి మురళి, ప్రసాద్, దామోదర్, రంగా, రమేష్, ఉపేందర్, ఎల్లయ్య, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

చిలుకూరు : మద్యం సేవించి వాహనాలు నడిపేతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ సురేష్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం రాత్రి చిలుకూరులో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయడంతో మీతో పాటు ఎదుటి వారు కూడా ప్రమాదానికి గురవుతారని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



గ్రంథాలయం ప్రారంభించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ విజయనాయక్

నడిగూడెం : మండల కేంద్రంలోని కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రంథాలయం, రీడింగ్ రూమ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయనాయక్ కోరారు. కళాశాలలో నూతన గ్రంథాలయం, రీడింగ్ రూమ్‌లను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఇన్‌చార్జ్ జాన్‌పాషా, అధ్యాపకులు శ్రీధర్, కృష్ణ, మహేష్, ఉపేందర్, రజిత, తేజశ్రీ, సుజాత, వీరన్న, కె.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగరాజు, శైలజ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు గది.. వానొస్తే ఇబ్బంది

- శిథిలావస్థలో వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం
- వానకు గది కురుస్తూ తడుస్తున్న రికార్డులు, పత్రాలు
- వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, ప్రజలు



శిథిలావస్థలో నేరేడుచర్ల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం



ఇరుకు గదుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దీంతో వర్షాకాలంలో భవనం కురుస్తోంది. గది కిటికీలకు తలుపులు కూడా లేకపోవడంతో వర్షాకాలంలో వీచే గాలులకు గదిలోని రికార్డులు చెల్లాచెదురు అవుతున్నాయి. భవనం కురవడంతో పాటు కిటికీ నుంచి వర్షపు జల్లు కొట్టి రికార్డులు తడిసి ముద్దవుతున్నాయి. ప్రభుత్వాలు కల్పిస్తున్న వ్యవసాయ పథకాల కోసం రైతులు దరఖాస్తు చేసుకున్న పత్రాలను ఇరుకు గదిలోనే భద్రపరించారు. అవి వర్షానికి తడిచిపోతున్నాయి. అంతేకాకుండా ఒక్కటే గది అది కూడా ఇరుకుగా ఉండడంతో వివిధ పనుల మీద వ్యవసాయ అధికారి కార్యాలయానికి వచ్చే మండలంలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రికార్డులు పెట్టేందుకు కూడా సరైన స్థలం లేక కార్యాలయ సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు. గదిలో రైతులు కుర్చునేందుకు కూడా స్థలం లేదు. ఈ విషయంపై పట్టించుకునే నాథుడు కవరువయ్యారని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా పాలకులు, వ్యవసాయ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ కార్యాలయం దుస్థితిని పరిశీలించి నూతన భవనం మంజూరు చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా



నేరేడుచర్ల వ్యవసాయ శాఖ కార్యాలయం దుస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. ఇరుకు గదిలో కార్యాలయం నిర్వహించడం ఇబ్బందిగా ఉంది. నూతన కార్యాలయాన్ని విశాలంగా నిర్మిస్తే కార్యాలయం రికార్డులను భద్రతపరచడంతో పాటు రైతులకు ఇబ్బందులు తొలగుతాయి.

– జావీద్, మండల వ్యవసాయ శాఖ అధికారి, నేరేడుచర్ల

కేంద్ర పథకాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న ఎస్‌బీఐ ఆర్‌ఎం అనిల్‌కుమార్

గరిడేపల్లి : ఎస్‌బీఐ ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎస్‌బీఐ ఆర్‌ఎం అనిల్‌కుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని గడ్డిపల్లిలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జన సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ జన్‌ధన్ ఖాతా తీసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, అటల్ పెన్షన్ యోజన లాంటి ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకోవాలని కోరారు. ఏదైన ప్రమాదం జరిగితే వీటితో వచ్చే ప్రమాద బీమా కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తుందన్నారు. ఏజీఎం నాగేశ్వరరావు, ఎల్‌డీఎం వెంకటనాగప్రసాద్, సీఎం ఎఫ్‌ఐ ప్రమోద్, ఎఫ్‌ఐ మూర్తి, సుకుమార్, హరిప్రసాద్, శ్రవణ్‌కుమార్, గోపి, రాంబాబు, ప్రసన్న, అశోక్, వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమంపై నిర్లక్ష్యం తగదు

గరిడేపల్లి : కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తగదని భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ)జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభలో ఆయన మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఎస్‌కె యాకూబ్, అధ్యక్ష, కార్యదర్శులుగా జంజనం కోటేశ్వరరావు, నందిపాటి నరహరి, కోశాధికారిగా కొల్లపూడి భాస్కర్, ఉపాధ్యక్షులుగా వంగూరి ఉపేందర్, పోతబత్తిని బాజీ, సహాయ కార్యదర్శులుగా లింగం సైదులు, చామకూరి గోపిచందర్, ఆర్గనైజర్‌గా వాసరాసి నారాయణ, కమిటీ సభ్యులుగా షేక్ ఖాదర్‌బాబు, మచ్చ వెంకటేశ్వర్లు, గుండెపంగు పెద్ద సతీష్, షేక్ సైదా హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి చల్లా జయకృష్ణ, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు గుండు ఉపేందర్, గండు స్వామి, లక్ష్మయ్య, వీరస్వామి, నాగయ్య, మైసయ్య పాల్గొన్నారు.

కిట్స్ కాలేజీ చైర్మన్, కుటుంబ సభ్యులపై దాడి

చివ్వెంల : మండల పరిధిలోని గుంపుల గ్రామం వద్ద గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కిట్స్ కాలేజీ చైర్మన్, కుటుంబ సభ్యులపై దాడి చేసి గాయపర్చారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ పట్టణంలోని కిట్స్ కాలేజీ చైర్మన్ నీలా సత్యనారాయణ తన కూతుళ్లతో కలిసి గురువారం రాత్రి హైదరాబాద్ నుంచి కోదాడకు వెళ్తున్నాడు. అయితే వారి కారును వెంబడించిన దుండగులు మండల పరిధిలోని గుంపుల గ్రామ శివారులోకి రాగానే అడ్డగించి, కారు అద్దాలు ధ్వంసం చేశారు. అంతేకాకుండా వారిపై పెప్పర్ స్ప్రే చల్లారు. నీలా సత్యనారాయణను బయటకు లాగి గాయపర్చారు. అడ్డు వచ్చిన అతడి కుమార్తెలపై కూడా దాడి చేశారు. వెంటనే నీలా సత్యనారయణ ఈ విషయాన్ని పోలీస్ స్టేషన్‌లో తెలియజేశారు. తమపై దాడి చేసిన వ్యక్తి తుమ్మెపల్లి మల్లిఖార్జున్ అని నీలా సత్యనారాయణ కుమార్తె విద్య తెలిపిన వివరాల ప్రకారం ఎస్‌ఐ వి.మహేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సత్యనారాయణ ప్రస్తుతం సూర్యాపేట హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతం



కోదాడరూరల్ : పూజలో పాల్గొన్న మహిళలు



నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

నేరేడుచర్ల : శ్రావణ మాసం రెండవ శుక్రవారం సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలోని విజయదుర్గ ఆలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు మొలుగు శ్రీనివాసచార్యులు అ మ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి వేదమంత్రోత్సవాల మధ్య పూజలు జరిపారు. అనంతరం భక్తులు అమ్మవారికి దర్శించుకున్నారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవారం పూజలు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలోని శ్రీ ఆదివరాహ, వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రం, హుజూర్‌నగర్‌లోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించారు. వేదపారాయణం, నీరాజన మంత్రపుష్పం తదుపరి తీర్థప్రసాదాల వినియోగం గావించారు. ఆలయంలో కీర్తనలతో భజనలు చేశారు. ఆలయ పూజారులు, పురప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో..

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయి శివారులో గల మరకత మహాలక్ష్మీదేవి ఆలయంలో శ్రావణమాస రెండో శుక్రవారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు తీరొక్కపూలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా యాదా హనుమంతరావు– కళ్యాణి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సన్నబియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



మోతె : లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



మునగాల : ముకుందాపురం వద్ద సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మోతె : అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు, సన్న బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శుక్రవారం మోతె మండల కేంద్రంతో పాటు మండలంలోని హుస్సేన్‌బాద్, లాల్‌తండా గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్‌తో కలిసి రేషన్ కార్డులు పంపిణీ చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్దకాలం రాష్ట్రాన్ని పాలించినా ప్రజలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం ఇవ్వకపోవడం, ఇళ్లు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. మోతె మండలంలో 28 రేషన్ దుకాణాల పరిధిలో 14497 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. మోతె మండలంలో 277 కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు 1091 కార్డుల్లో అదనపు కుటుంబాలను చేర్చినట్లు తెలిపారు. కాగా, హుస్సేన్‌బాద్‌లో మాజీ సర్పంచ్ కుటుంబాన్ని, లాల్‌తండాలో మాజీ జెడ్పీటీసీ మాత్యనాయక్ తల్లి అకాల మరణం పొందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీఓ ఆంజనేయులు, వైద్య అధికారి యశ్వంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముప్పాని ఆశ, మాజీ జెడ్పీటీసీ పుల్లారావు, నాయకులు మైనంపాటి గుర్వారెడ్డి, నూకల మధుసూదన్ రెడ్డి, ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సామ చిన వెంకటరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, ఎలుగు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మునగాల : రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని ముకుందాపురం గ్రామ పరిధిలో రూ.2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన 33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం మునగాల శివారులోని సాగర్ ఎడమ కాలువ ప్రధాన లాక్‌ల వద్ద ముక్త్యాల బ్రాంచ్ కాలువకు నీటిని విడుదల చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్‌ఈ ఫ్రాంక్లిన్, డీఈ దాలినాయుడు, ఏడీఈ వెంకటకృష్ణ, ఏఈ వికాస్, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ, డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఉప్పుల జానకిరెడ్డి, చింతకాయల నాగరాజు, మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ నంద్యాల కోటిరెడ్డి, రిటైర్డు అదనపు ఎస్పీ పందిరి శ్రీనివాసరెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

దొడ్డా పద్మ ఆశయాలు సాధించాలి



చిలుకూరు : దొడ్డా పద్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి, నాయకులు

చిలుకూరు : మాజీ ఎమ్మెల్యే దొడ్డా నర్సయ్య సతీమణి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు దొడ్డా పద్మ ఆశయాలు సాధించాలని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం చిలుకూరులో దొడ్డా పద్మ చిత్రపటం వద్ద ఆమె నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొరియర్‌గా సేవలు అందించిన ఘనత దొడ్డా పద్మది అని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంత రావు, సీపీఐ మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శులు మండవ వెంకటేశ్వర్లు, సాహెబ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఎన్నిక



సమావేశంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా మండలంలోని అల్లీపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగసాని నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా విజయ, చంద్రశేఖర్‌లు, కోశాధికారిగా నారమ్మ, గౌరవాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, సీతారాములు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయం స్థలంలో బెల్ట్‌షాపుల నిర్వహణపై చర్యలు తీసుకుంటాం

అనంతగిరి : మండలంలోని వెంకట్రాంపురం, కోదాడ మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామాల సెంటర్‌లో గల రామాలయం స్థలంలో బెల్ట్‌షాపులు ఏర్పాటు చేయడంపై శుక్రవారం సాక్షి దినపత్రికలో 'రామాలయం స్థలంలో బెల్ట్ షాపులు'అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి దేవాదాయ శాఖ, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ కథనాన్ని అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ జలగం సుధీర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతాలో రాష్ట్ర డీజీపీ, సూర్యాపేట జిల్లా ఎస్పీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులను ట్యాగ్ చేస్తూ పోస్ట్ పెట్టాడు. దీంతో దేవాదాయ శాఖ, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఎన్‌ఆర్‌ఐ జలగం సుధీర్‌ను ఫోన్‌లో సంప్రదించారు. రామాలయంలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసిన విషయంపై వారం రోజుల్లో విచారణ జరిపి నిర్వాహకులపై, ఈవిషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పినట్లు ఆయన తెలిపారు.

విద్యా సమస్యలపై పోరాడాలి

హుజూర్‌నగర్ : విద్యా సమస్యలపై విద్యార్థులు పోరాడాలని బీఆర్‌ఎస్‌వీ నాయకులు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను వారు పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్‌వీ నాయకులు నవీన్‌కుమార్, సందీప్, భాస్కర్, శివ, ఇంతియాజ్, జోసెఫ్, సూర్య, వికాస్ పాల్గొన్నారు.

రఘు కుటుంబానికి రూ.50 వేల ఆర్థికసాయం



రఘు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంద కృష్ణమాదిగ

కోదాడరూరల్ : కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పడిశాల రఘు ఇటీవల అకాల మరణం చెందాడు. అతని కుటుంబానికి అండగా నిలిచేందుకు జిల్లా మాదిగ జర్నలిస్టులు రూ.50 వేలను సేకరించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఆ నగదును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేతుల మీదుగా రఘు భార్య మౌనికకు అందజేశారు. కార్యక్రమంలో ఎంజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, కోదాడ అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీకాంత్, బంకా వెంకటరత్నం, తోటపల్లి నాగరాజు, చీమ చంద్రశేఖర్, ఏపూరి సునీల్, రవీంద్ర, రాకేష్, ఆంజనేయులు ఉన్నారు.

నిబద్ధతతో లక్ష్యసాధన సాధ్యం

గరిడేపల్లి : ఆధునిక సమాజంలో నిబద్ధతతోనే లక్ష్య సాధన సాధ్యమవుతుందన్న విషయాన్ని యువత గుర్తించాలని మోటివేషనల్ స్పీకర్, ఇన్నాక్ నారీ సెల్ రీజనల్ డైరెక్టర్ వీరవెల్లి శ్రీలత అన్నారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన యువ వికాస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. యువత విద్యలో నైపుణ్యతతో పాటు సామాజిక అంశాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, హెచ్‌ఎం సువర్ణ, ఉపాధ్యాయులు, లయన్స్‌క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, రామయ్య, సోమయ్య పాల్గొన్నారు.

పేదల పక్షాన ఎర్రజెండా

మునగాల : పేద ప్రజల పక్షాన ఎర్రజెండా నిరంతరం పోరాటాలు చేస్తోందని సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండలంలోని కలకోవలో సురభి వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించిన అమరవీరుల స్మారకసభలో ఆయన మాట్లాడారు. ఆనాడు మునగాల పరగణాలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సీమ గుర్వయ్య, ముదిగొండ వీరయ్యతో పాటు అనేకమంది తమ ప్రాణాలు అర్పించారని, కలకోవలో నాటి మండవ కోటయ్య నుంచి నేటి మండల శాంతి బాబు వరకు అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారని తెలిపారు. సీపీఎం నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, చందా చంద్రయ్య, ఎం.వెంకటాద్రి, బి.కృష్ణారెడ్డి, బి.నాగయ్య, వెంకటకోటమ్మ, డి.స్టాలిన్‌రెడ్డి, ఎస్.పిచ్చయ్య పాల్గొన్నారు.

వన నర్సరీ పరిశీలన

నడిగూడెం : నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని డీపీఓ యాదగిరి అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో వన నర్సరీని పరిశీలించి మాట్లాడారు. అన్ని కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలు, ప్రధానహదారుల వెంట మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఏపీఓ రవీందర్, విజయకుమారి, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, ఉపాధి సిబ్బంది ఉన్నారు.

రూపాయికే బీఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ప్లాన్

కోదాడ: భారత స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారుల కోసం బీఎస్ఎన్ఎల్ రూపాయికే ఫ్రీడమ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టినట్లు ఆ సంస్థ కోదాడ సబ్ డివిజినల్ ఇంజనీర్ కాసాని శ్రీనివాస రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లాన్ 30 రోజుల పాటు అమలులో ఉంటుందని, అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత కాల్స్‌తో పాటు రోజూ 2జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు ఉచితంగా పంపవచ్చని పేర్కొన్నారు. ఈ ఆఫర్ కింద కొత్తగా ప్రీ పెయిడ్ కనెక్షన్ తీసుకొనేవారు, పోర్టబిలిటీ ద్వారా బీఎస్ఎన్ఎల్‌లోకి మారాలనుకునే వారికి అదనంగా సిమ్ కార్డు ఉచితంగా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ ప్లాన్ ఆగస్టు 1 నుంచి 31వ తేదీ వరకు అమల్లో ఉంటుందని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కోదాడరూరల్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింత బాబుమాదిగ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద మాదిగలకు రూ.12లక్షల రుణం, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, డప్పు, చెప్పులు కుట్టే వారికి రూ.6వేల పింఛన్ ఇవ్వకుండా మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాణాల అబ్రహం, కందుకూరి నాగేశ్వరరావు, బొల్లెపోగు స్వామి,బాబురావు, శ్రీను, రాము ఉన్నారు.

తల్లిపాలతో రోగ నిరోధక శక్తి

హుజూర్‌నగర్ : తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీఓ వెంకటలక్ష్మి, డాక్టర్ వనజ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలకు బ్రెడ్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. శిశువు పుట్టిన గంటలోపు ముర్రుపాలు ఇస్తే తల్లీబిడ్డకి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. డాక్టర్లు రజిని, సింధు, సూపర్‌వైజర్లు సోమమ్మ, వసంతలక్ష్మి, సునీత, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ వై.రాజేష్, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

మఠంపల్లి: గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మఠంపల్లిలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆయన సాగర్ సిమెంట్స్ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వానాకాలం పంటలు సాగుచేస్తున్న రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, పల్లె వెంకట్ రెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, పోషనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, తిరుపయ్య, భద్రారెడ్డి పాల్గొన్నారు.

టీబీ రహిత సమాజానికి కృషిచేయాలి



మునగాల : మాధవరంలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గరిడేపల్లి : టీబీ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని మండల వైద్యాధికారి నరేష్ కోరారు. శుక్రవారం మండలంలోని రంగాపురం గ్రామంలో టీబీఎస్ఈఫ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సీజన్‌లో ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, మమత, ఉపేందర్, సైదమ్మ పాల్గొన్నారు.

మాధవరంలో క్షయ నిర్ధారణ శిబిరం

మునగాల : క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వినయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మునగాల మండలంలోని మాధవరంలో రేపాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిక్షయ్ శిబిర్ క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శిబిరంలో 95 మంది హాజరుకాగ, 27 మంది నుంచి కళ్లె సేకరించి పరీక్షల కోసం జిల్లా కేంద్రంలోని ల్యాబ్‌కు పంపించామని డాక్టర్ వినయ్‌కుమార్ వివరించారు. ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, హెల్త్ సూపర్‌వైజర్ జయమ్మ, జిల్లా టీబీ కోఆరినేటర్ బడుగు ప్రసాద్, డీఈఓ మాధవరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీందర్, హెల్త్ అసిస్టెంట్ కొర్రా లింగయ్య, ఏఎన్ఎంలు శాంతమ్మ, లలిత, గ్రామ పంచాయతీ సెక్రటరీ అక్షిత, ఆశవర్కర్లు అరుణ, రమణ, లక్ష్మి, మేరమ్మ, అలివేలు, డి.నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీసీ రిజర్వేషన్ సాధనకు సహకరించాలి

నేరేడుచర్ల : బీసీ రిజర్వేషన్ సాధనకు ప్రధాన రాజకీయ పార్టీలు సహకరించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. శుక్రవారం నేరేడుచర్లలోని విశ్వబ్రాహ్మణ సత్రంలో జరిగిన బీసీ జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, నాగేశ్వర్‌రావు, మార్కెండేయ, కీత భద్రయ్య, యాదగిరి, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, శ్రీను, వెంకట్, భాస్కర్, రాజేష్, చంద్రయ్య, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, శంకరాచారి, రామకృష్ణ, సైదులు, తులసి, నాగమ్మ, చంటి తదితరులున్నారు.

పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం

హుజూర్‌నగర్ : పట్టణంలో శుక్రవారం హుజూర్‌నగర్ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా సంఘంలో చేరిన సభ్యులకు వెల్ఫేర్ కార్డులు, సంఘ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సంఘ నాయకులు నాగుల్ మీరా, మల్లేష్, నాగేంద్రబాబు, శ్రీను, నరేష్, సారయ్య, రాజేష్, బాబా, జలాల్, నరేష్, సైదులు పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ కరపత్రం విడుదల

నేరేడుచర్ల : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 5వ తేదీన సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించతలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడుచర్ల, పాలకవీడు, పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చలో కలెక్టరేట్ కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, నర్సింహారావు, రషీద్‌ఖాన్, శ్రీనివాస్, రాఘవారెడ్డి, జానయ్య, శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

నడిగూడెం : సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్‌రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కేఎల్ఎన్ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాలతో పాటు త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం గురుకుల వసతి గృహంలో వంటశాలలను పరిశీలించారు. జ్వరంతో ఉన్న విద్యార్థులకు టెస్టులు చేయించగా ఎలాంటి వ్యాధులు సోకలేదని రిపోర్టులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో కేఎల్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్, వైస్ ప్రిన్సిపాల్ జానిపాషా, గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ హైమావతి, స్టాఫ్ నర్సు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీధర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.